# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.20.08-2018.**

**<u>పేస్‌బుక్ మరియు వాట్సప్‌లలో చాటింగ్ చేస్తున్నాడని హత్య చేసిన కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్</u>**

ది.16.08.2018వ తేదీన రాత్రి 9.00 గంటలకు విజయవాడ సిటీ, కృష్ణలంక, బియ్యపుకొట్టు బజారులో నివాసము ఉండే లంకా స్వరూప అను ఆమె తన భర్త అయిన నాగ వెంకట సీతారామాంజనేయ శర్మ ది. 15.08.2018న మధ్యాహ్నం 01.00 గంటలకు బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని తన భర్త గత ఒక నెల రోజులనుండి ఒక అమ్మాయితో ఫేస్‌బుక్ మరియు వాట్సప్‌లలో చాటింగ్ చేస్తున్నాడని ఆమె భర్త స్నేహితుల ద్వారా ఆమె తెలుసుకొని అమ్మాయి యొక్క భర్తయే ఏదైనా చేసి యుంటాడని ఇచ్చిన రిపోర్టు పై కృష్ణలంక పి.ఎస్ లో క్రైం నెం.576/2018 U/H Man Missing గా కేసు రిజిష్టరు చేసి దర్యాప్తు చేయగా దర్యాప్తు లో భాగంగా గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్. హెచ్. 16కు ఆనుకొని యున్న బిస్మిల్లా బిర్యానీ పాయింట్ దగ్గర శరీరంపై కట్‌డ్రాయర్‌తో ఉన్న సుమారు 35 సం॥లు వయస్సు గల శవమును గుర్తించి నాగ వెంకట సీతారామాంజనేయ బంధువులకు చూపించగా వారు సీతారామాంజనేయ శర్మ గా గుర్తించారు. శవంపై క్రింద నుండి పై వరకు మొత్తం కందుదు గాయాలు ఉన్నందున మ్యాన్ మిస్సింగ్ కేసును మర్డర్ కేసుగా నమోదు చేసినాము. దర్యాప్తులో భాగంగా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని మరియు సి.సి.ఫుటేజ్‌లను ఉపయోగించి సదరు నాగ వెంకట సీతారామాంజనేయ శర్మను గవర్నరుపేట ఎన్.టి.ఆర్ కాంప్లెక్సులో మొబైల్ రిపేరు షాపు నడుపుతున్న కలతోటి సాయి శ్రీనివాస్ మరియు అతని స్నేహితులు కలసి ది.15.08.2018న మధ్యాహ్నం 2.00 గంటల ప్రాంతములో ఎన్. టి.ఆర్ కాంప్లెక్సు సెల్లార్‌లో కొట్టి అక్కడ నుండి తీసుకొని వెళ్లిపోయినట్లుగా గుర్తించినాము. ఈ రోజు అనగా ది.20.08.2018న ఉదయం 7.30ని॥లకు ఉంగుటూరు మండలం, తేలప్రోలు గ్రామములో కలతోటి సాయి శ్రీనివాస్ అతని స్నేహితులు అయిన డాకారపు సాయి శ్రీనివాస్ (24 సం॥లు) మొహమ్మద్ సర్వర్ (24 సం॥లు), తమ్మిన విజయబాబు (21 సం॥లు), లక్కసాని సతీష్ (28 సం॥లు) షేక్ ఫరూఖ్ (22సం॥లు) అను వారులను కృష్ణలంక సి.ఐ.గారు అయిన పి. చంద్ర శేఖర్ గారు అరెస్టు చేసినారు.

సదరు కేసులో ఎ-1 ముద్దాయి అయిన కలతోటి సాయి శ్రీనివాస్, కృష్ణలంక , బాలాజీ నగర్ అను అతను 4 సంవత్సరముల క్రితం మౌనిక అను అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకొన్నాడు. గత కొద్ది కాలముగా మౌనిక కృష్ణ లంకకు చెందిన నాగ వెంకట సీతారామాంజనేయ శర్మ తో వాట్సప్, Instagram లో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్నట్లు ఈ విషయం ది.14.08.2018 రాత్రి ఆమె భర్త అయిన కలతోటి శ్రీనివాస్‌కు తెలిసిపోయినట్లు మొబైల్‌ను చూడగా అసభ్యకరమైన మెసేజ్‌లు మరియు ఫోటోలు ఉన్నవి. అంతట సాయి శ్రీనివాస్ నాగ వెంకట సీతారామాంజనేయ శర్మకు ఫోన్ చేసి ఎన్.టి.ఆర్ కాంప్లెక్సు రమ్మనట్లు రాకపోతే మీ ఇంటికి వచ్చి పరువు తీస్తాను అని బెదిరించగా అంతట నాగ వెంకట సీతారామాంజనేయ శర్మ నేనే అక్కడకు వస్తానని చెప్పి ది.15.08.2018వ తేదీన మధ్యాహ్నం 1.00లకు య ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్‌లో ఉన్న కలతోటి సాయి శ్రీనివాస్ షాపు వద్దకు వెళ్లినాడు. అంతట ముందస్థు ప్రణాళిక ప్రకారం ముద్దాయి మరియు అతని స్నేహితులు కలసి కర్రలతో కొట్టి తేలప్రోలులో లక్ష్మీ రెసిడెన్సీ వెంచర్ వద్ద ఉన్న షెడ్డులోకి తీసుకొని వెళ్ళి రాత్రంతా కర్రలతో కొట్టి చిత్రహింసలకు గురిచేసి చంపివేసి అతని శరీరంపై బట్టలన్నీ తీసివేసి గన్నవరం ఎన్ హెచ్ 16 రోడ్డుకు ఆనుకొని యున్న బిస్మిల్లా హోటల్ వద్ద పడివేసినారు.

అకారణంగా చాటింగ్ చేస్తున్నాడనే కారణంతో ముద్దాయిలు ఆరుగురు కలసి నాగ వెంకట సీతారామాంజనేయ శర్మను చిత్ర హింసలకు గురిచేసి చంపివేసినారు. ఈ కేసు రిపోర్టు అవగానే అత్యంత వేగంగా దర్యాప్తు చేసిన ఎస్ ఐలు అయిన జానకి రామయ్య, రమేష్ మరియు కానిస్టేబుల్ ప్రసాద్‌ను శ్రీ విజయవాడ పోలీస్ కమీషనర్ గారు అభినందించారు.